**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : జనవరి 19, 2017.

## పేటిఎంకు చంద్రబాబు లొంగుబాటుని ఖండించడి

మోడీ పెద్దనోట్ల రద్దు, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం చంద్రబాబుల వంటి వారి మద్దతు డిజిటల్ కంపెనీలకు వరంగా మారింది. లక్షల కోట్ల రూపాయలు లాభాలు కల్లెదుట సాక్షత్కరిస్తున్నాయి. విజయగర్వంతో అహంకారం తలకెక్కి పేటిఎం సిఈవో విజయ్ శంకర్‌శర్మ తమదారికి అడ్డొస్తే యుద్ధ ట్యాంకుల్లా తొక్కేస్తామని పేటిఎం ఉద్యోగులు ఇచ్చిన విందులో చిందులేశాడు. అటువంటి అహంకారి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ గ్రామాన పేటిఎం బ్యాంకులు, డిజిటల్ యూనివర్శిటీ పెట్టమని చంద్రబాబు కోరడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. దేశ విదేశీ కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కైన మోడీ, చంద్రబాబులు మన దేశ సంపదను దేశ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి దేశ ద్రోహానికి తలపడుతున్నారు. రాష్ట్రంలో పేటిఎం పెట్టడానికి ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరాదని సిపియం పార్టీ డిమాండ్ చేస్తున్నది. పేటిఎం దోపిడికి వ్యతిరేకంగా పోరాడుతుంది. మనల్ని దోచుకునే ఈ దుష్ట శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి